క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటలకు 8వ వార్డులోని నారాయణగిరి, మాధవనగర్, రాజీవ్‌నగర్, సీతావానిగూడెంతో పాటు 13, 12, 11, 10, 9, 7,6, 5వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం


వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : పట్టణానికి చెందిన బి.వెంకటేశ్వర్లు తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను స్థానికంగా బీజేపీ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి, కాంగ్రెస్ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలపై పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, మెంట సురేష్, సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, గుజ్జ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తనిఖీలు


కప్రాయపల్లి చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆత్మకూరు(ఎం) : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని కప్రాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తనిఖీల్లో ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఏఎస్ఐ సైదులు, కానిస్టేబుల్ ప్రేమలత ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రమేష్

మోత్కూర్ : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎంపీపీ రచ్చ కల్పననర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పోన్నబోయిన రమేష్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సలీం, కరుణాకర్, వంశీ, స్వామి, మధు, ప్రవీణ్, ఇమామ్, రాకేష్, సుభాష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దండబోయిన మల్లేష్, సోమల్లు, రాజు, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు రాసాల వెంకటేశం మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెంకటేశంకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమిటీ ఎన్నిక

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ముదిరాజ్ సంఘం గ్రామ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా రాజబోయిన రంజిత్, ఉపాధ్యక్షుడిగా గుర్రాల నాగరాజు, కార్యదర్శిగా మంత్రి శ్రీశైలం, కోశాధికారిగా పసుల మచ్చగిరి, సహాయ కార్యదర్శిగా ఈర్ల మనీష్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా గుర్రాల మహేష్‌తో పాటు 32మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గుర్రాల రామకృష్ణ, గుర్రాల కృష్ణయ్య, రవి ఉన్నారు.

జిట్టాకు, పైళ్లకు సన్మానం


సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరిరూరల్ : తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మంగళవారం పట్టణంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బాలకృష్ణారెడ్డిని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబురు బీరుమల్లయ్య, చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, నల్లమస్ రమేష్‌గౌడ్, కేశపట్నం రమేష్, జక్కా రాఘవేంద్రరెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్‌గౌడ్, ఓంప్రకాష్‌గౌడ్, యేసు, లక్ష్మీనారాయణగౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు శ్యామల వెంకటేష్, పాండు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర

భువనగిరి : నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత శోభాయాత్ర మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆజాద్‌రోడ్డులోని శ్రీరామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్రను నిర్వహించి అనంతరం పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నిర్వహకులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, వడాయిగూడెం గ్రామాల్లో మంగళవారం దుర్గామాత నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం వద్ద ముత్తిరెడ్డిగూడెంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గుండు మనీష్‌గౌడ్, మకొలు సత్తయ్య, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణాగౌడ్, నాయకులు గుండు ముత్తయ్య, నీల పోశెట్టి, క్లాం కృష్ణ, ఉప్పలయ్య, రాంపల్లి చంద్రం గౌడ్, కొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సంతోష్, సుదర్శన్, కృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

రాజాపేట : దేవీ శరన్నవరాత్రోత్సవాలు ముగియడంతో మండలంలో మంగళవారం శ్రీ దుర్గామాత శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం, బొందుగుల, రాజాపేట, రేణికుంట, నెమిల, దూదివెంకటాపురం తదితర గ్రామాల్లో పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాలపై దుర్గామాతను ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.


భువనగిరి : పట్టణంలో దుర్గామాతను శోభాయాత్రగా తీసుకెళ్తున్న నిర్వాహకులు

బీబీనగర్ : మండలంలోని బీబీనగర్, జైనపల్లి, రాయరావుపేట, కొండమడుగు, వెంకిర్యాల తదితర గ్రామాల్లో మంగళవారం దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, సంతోషరమేష్, శ్రీనివాస్, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని సోమవారం రాత్రి రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డులో రావణాసురుడి భారీ ప్రతిమను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏసీపీ మొగిలయ్య హాజరై రావణాసురుడి ప్రతిమ దహన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ ఎస్.దేవేందర్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఆర్యవైశ్య ప్రతినిధులు, స్థానికులు మంచికంటి భాస్కర్‌గుప్త, కామిశెట్టి చంద్రశేఖర్, పాలడుగు వెంకటేశం, సోమవరపు సత్తయ్య, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.


బొమ్మలరామారం : అమ్మవారి చీరను అందుకుంటున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

సంస్థాన్ నారాయణపురం : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని జనగాం గ్రామంలో దుర్గాదేవి శోభాయాత్రలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, తోటాచారి, నర్సింహ, భాస్కర్, సుధాకర్, సుభాష్‌రెడ్డి, రమేష్, విగ్నేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు మంగళవారం ముగిశాయి. అందులో భాగంగా దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రలు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం పోశారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెళ్ల, రహీంఖాన్‌పేట, పారుపల్లి, పోతిరెడ్డిపల్లిలో దుర్గామాత శోభాయాత్ర మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.


గుండాల : శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


బీబీనగర్‌లో దుర్గామాతను ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


రామన్నపేట : పూజల్లో పాల్గొన్న భక్తులు

కేసీఆర్ పాలనలోనే పేదలకు భరోసా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్ పాలనలోనే పేదలకు భరోసా ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పల్లివాడకు చెందిన వివిధ పార్టీల యువకులు మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ పాలనతో దేశానికే దిక్సూచిగా నిలిచిన కేసీఆర్‌కు ప్రజలు మరోసారి పట్టం కట్టడం ఖాయమన్నారు. పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో జనపాల ఉపేందర్, దండిగ మల్లేశం, ఇప్పలపల్లి నవీన్, దండిగ రాజు, శింరంశెట్టి కళ్యాణ్, దండిగ ఉపేందర్, జిట్టంగి వేణు, క్లాం నవీన్, విజయ్ ఉన్నారు. కార్యక్రమంలో గడ్డం యాదగిరి, అవనగంటి నర్సింహ, దండిగ ఉపేందర్, నాగరాజు తదితరులు ఉన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


ప్రచారంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాల్వ గ్రామాల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం ప్రారంభించి మాట్లాడారు. పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, యువతకు నిరుద్యోగ భృతి, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళితులకు 3ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇలాంటి హామీలను విస్మరించి ఏఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తూ మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలవడానికి ప్రజల్లోకి వస్తున్నారని, వారిని తరిమికొట్టాలన్నారు. అనంతరం సంగెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుంభం శ్రీరాంరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, బొల్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, గరిసె రవి, తీగల కృష్ణయ్య, పలుసం సతీష్, వెంకటేశం, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, వెంకటేశం, నరేందర్‌రెడ్డి, గుండు దానయ్య, పోలేపాక జానకిరాములు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్రే నరసమ్మ మృతికి నివాళి

మోత్కూర్ : మండలంలోని సదర్శపురం గ్రామ మాజీ సర్పంచ్ వర్రే భిక్షం సతీమణి, సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు పెద్దమ్మ వర్రే నరసమ్మ(76) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. మంగళవారం ఆమె మృతదేహాన్ని వర్రే వెంకటేశ్వర్లు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ డిఫెన్స్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ వి.నర్సింహ, గ్రామస్తులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ సర్పంచ్‌లు కవిత, రాజుల శ్రీనిత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వారి స్వంత గ్రామమైన వంగపల్లిలో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మికతతో మనస్సుకు ప్రశాంతత ఉంటుందని, ప్రతీఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామస్తులు వారిని గజమాలతో సత్కరించి, పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చంద్రగాని జహంగీర్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ అజ్జు, కానుగు బొట్టు రాజుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కృష్ణస్వామి, బండి మహేష్, రాజీవ్‌గౌడ్, యడపల్లి మహేష్, అనిల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


గుండాల : సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988- 89లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం స్థానిక పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యోగక్షేమాలు తెలుసుకొని ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో గంజి చండీప్రసాద్, రాచకొండ కృష్ణయ్య, కొండూరు భాస్కర్, చెరుకు జంగయ్య, ఎమ్మే బాలరాజ్, అయిటిపాముల ప్రభాకర్, చిన్న కృష్ణయ్య, భాషటి శ్రీధర్, బొక్క మంగారెడ్డి, సీహెచ్ జంగయ్య, కె.జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 బ్యాచ్ విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఏలేటి సంజీవరెడ్డి, బ్రహ్మచారి, జయపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు మన్నే అంజయ్య, రామ్‌రెడ్డి, సైదులు, విద్యావలంటీర్‌లు వి.రమేష్, డి.ఐలయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


వలిగొండలో..

కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి


ప్రతిభావంతులైన కురుమలను సన్మానిస్తున్న నాయకులు

మోటకొండూర్ : కురుమలు చైతన్యమై రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని తేర్యాల గ్రామంలో కురుమ సామాజిక వర్గంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్న వారిని సన్మానించి మాట్లాడారు. అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ ఉన్నత స్థానాలు పొంది తరువాత తరాల వారికి మార్గదర్శకంగా ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ, రేగు మహేశ్వరి, మంత్రి సాయిప్రసాద్, మంత్రి శ్రవంతి, అనిత, రేణుక, మహేందర్, చిన్నం సంధ్య, మంత్రి మల్లేష్, సుమలత, రాములు, మాధవిలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

కుక్క దాడిలో ఏడుగురికి తీవ్ర గాయాలు

మోత్కూర్ : కుక్కల దాడిలో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మోత్కూరులోని అంగడి బజార్‌లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెండు పిచ్చి కుక్కలు మోత్కూర్‌లోని అంగడి బజార్‌లో కందకూరి గణేష్, కాముల బక్కమ్మ, సురారం అనసూయ, ఎడ్ల పక్కిరు, మేడబోయిన లింగమల్లమ్మ, రాములమ్మ ఏడుగురిపై దాడి చేసి కరిచాయి. గాయలు తీవ్రంగా కావడంతో వారందరినీ హైదరాబాద్‌లోని నల్లకుంట ఫీవర్ ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాఘవాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూదగాని శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కాటం నర్సింహ, సత్యనారాయణ, బంటు నర్సింహ, శ్రవన్, పవన్, రాజేష్ ఉన్నారు.

బహుమతులు అందజేత

ఆలేరురూరల్ : పట్టణంలో సద్దుల బతుకమ్మ పోటీలను కౌన్సిలర్ బేతి రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని వివిధ కూడల్లో సహజ పూలతో చేసిన బతుకమ్మలను ఎంపిక చేసి 45మంది మహిళలకు మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కనుకదుర్గమ్మ దేవాలయం చైర్మన్ కొలుపుల హరినాథ్, పుట్ట మల్లేషం, నీలం పద్మ, వెంకటస్వామి, మహిళలు పాల్గొన్నారు.

ఊరూరా విజయదశమి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సోమవారం దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాలపిట్ట దర్శనాలు చేసుకున్నారు. అగమశాస్త్రం ప్రకారం ఆయుధ పూజలు నిర్వహించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి పట్టణంలోని అంజనాద్రి దేవాలయంలో జమ్మిఆకు తెంచుకుంటున్న స్థానికులు


యాదగిరిగుట్ట : యాదాద్రి ఆలయంలో ఆయుధాలకు పూజలు చేస్తున్న ఈఓ, అధికారులు


భువనగిరి : ఆంజనేయ స్వామి దేవాలయంలో జమ్మి ఆకు తీసుకుంటున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి


భువనగిరి పట్టణంలో రావణదహనం చేస్తున్న ఆర్డీఓ అమరేందర్ దంపతులు, కౌన్సిలర్ కవిత


చౌటుప్పల్‌లో రావణాసుర వధ కార్యక్రమాన్ని తిలకించేందుకు హాజరైన ప్రజలు


మోత్కూరు : ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రి మేఘారెడ్డి, గ్రామస్తులు


చౌటుప్పల్‌లో విజయదశమి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, గ్రామస్తులు


భువనగిరి : ఆలేరు మండలం మంతపురిలో జమ్మిఆకు కోసం చెట్టు ఎక్కిన గ్రామస్తులు


చౌటుప్పల్‌లో రావణాసుర వధను ప్రారంభిస్తున్న ఏసీపీ మొగిలయ్య


భూదాన్ పోచంపల్లి : రావణాసుర వధలో పాల్గొన్న గ్రామస్తులు


రాజాపేటలో శమీ పూజకు వెళ్తున్న ఠాకూర్ వంశస్తులు

భారీగా నగదు స్వాధీనం

భువనగిరి క్రైం : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మంగళవారం పోలీసులు ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో భారీగా నగదుతో పాటు మద్యం స్వాధీనం చేసుకున్నారు. రూ.14.7లక్షల నగదుతో పాటు రూ.20,012 రూపాయల విలువ గల 35.54 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వలిగొండలో రూ.10,14,500లు..

వలిగొండ: వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం వలిగొండ మండల కేంద్రం నుంచి భువనగిరి వైపు బైక్‌పై వెళ్తున్న శ్రీకాంత్ అనే వ్యక్తి నుంచి రూ.10,14,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో పట్టుబడిన నగదును జిల్లా ట్రెజరరీ కార్యాలయంలో అప్పగించినట్లు పేర్కొన్నారు.

పంతంగి టోల్‌ప్లాజా వద్ద రూ.2.63లక్షలు..

చౌటుప్పల్: మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం పోలీసులు రూ.2.63లక్షలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలాపురం వెళ్తున్న కారులో ఓ వ్యక్తి వద్ద ఈ నగదు లభ్యమయ్యింది. సరైన ఆధారాలు చూపించకపోవడంతో పట్టుబడిన నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపించామని సీఐ ఎస్.దేవేందర్ తెలిపారు.

రామన్నపేటలో రూ1.30లక్షల నగదు సీజ్

రామన్నపేట : రామన్నపేటలో శివారులోని చెక్‌పోస్ట్ వద్ద స్థానిక పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేశారు. మేడ్చల్ నుంచి నల్లగొండకు నానో కారులో వి.ఏలేందర్ ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ రూ.1.30లక్షలను గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.

యువతి అదృశ్యం

రామన్నపేట : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొట్ట రామచంద్రయ్య కూతురు నిఖిత ఈనెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికారు. ఆచూకీ లభ్యం కాలేదు. తండ్రి రామచంద్రయ్య మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బియ్యం అందజేత

భువనగిరిరూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన అన్నంపట్ల సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. మంగళవారం బస్వాపురం గ్రామ యువ నాయకుడు ఉడుత నరేష్ వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు.